

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 04 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 79 పేజీలు : 4 వెల : రూ 3-00


# సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: నవంబర్ 14న తిరుపతిలో జరగనున్న 29వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లపై బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. సదరన్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దానివల్ల సమావేశంలో చర్చ జరిగి మేలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏపీ విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను అజెండాలో పొందుపరిచామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. తమిళనాడు నుంచి తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు, రూ.6,300 కోట్ల విద్యుత్ బకాయిలు, రెవిన్యూలోటు, రేషన్ బియ్యంలో హేతుబద్ధతలేని రీతిలో కేంద్రం కేటాయింపులు, తెలంగాణ నుంచి రావాల్సిన సివిల్ సప్లైస్ బకాయిల అంశాలపై చర్చించాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఎఫ్‌డీ ఖాతాల స్తంభన, ఆస్తుల విభజనలో అపరిష్కృత అంశాలనూ ప్రస్తావించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా సదరన్‌జోనల్ కౌన్సిల్ సమావేశంలో

## సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లపై సీఎం జగన్ సమీక్ష

ప్రస్తావించాలని ఈ సన్నాహక సమావేశంలో నిర్ణయించారు. కేఆర్ఎంబీ పరిధిలోకి జూరాల ప్రాజెక్టును తీసుకురావాలన్న అంశాన్ని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించాలన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం ప్రతిపాదనల మీద సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై రాష్ట్రానికి మేలు జరిగేలా, వీలైనంత త్వరగా సాకారం అయ్యే ప్రణాళికలు, రాష్ట్రం సూచిస్తున్న ప్రత్యామ్నాయాలపై వివరాలు తయారుచేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలతో అధికారులు సిద్ధం కావాలని ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో ఇతర రాష్ట్రాలు ప్రస్తావించే అంశాల్లో రాష్ట్రానికి సంబంధించిన విషయాలు ఉంటే.. వాటిపై కూడా తగిన రీతిలో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించనున్న 29వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ అతిథ్యమిస్తోంది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాండిచ్చేరి, అండమాన్‌నికోబార్, లక్షద్వీప్ లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరవుతారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం.. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరిష్కారం కానీ పలు కీలకమైన అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ సమావేశంలో హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ గౌతం సవాంగ్, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్, జలవనరు లశాఖ కార్యదర్శి జె శ్యామలరావు, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ (స్టేట్ రీఆర్గనైజేషన్) ఎల్ ప్రేమచంద్రారెడ్డి, అటవీ పర్యావరణశాఖ కార్యదర్శి జి విజయ్ కుమార్, మత్స్యశాఖకమిషనర్‌కె కన్నబాబు, అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎ రవి శంకర్, ఇంటెలిజెన్స్ చీఫ్ కె వి రాజేంద్ర నాథ్‌రెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బద్వేల్ తీర్పుతో చంద్రబాబు మైండ్ బ్లాక్: నందిగం సురేష్



అమరావతి: విహార యాత్రకు వచ్చినట్టు చంద్రబాబు ఏపీకి వస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎంపీ నందిగం సురేష్ మండిపడ్డారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు, ఆయన కుమారుడు, దత్తపుత్రుడు ఇళ్లు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. వీరంతా రాష్ట్రానికి సంబంధంలేని వ్యక్తులుగా ప్రజలు భావిస్తున్నారన్నారు. "చంద్రబాబు ఫ్యామిలీ ఓట్లు కుప్పంలో లేవు. చుట్టం చూపుగా రాష్ట్రానికి వచ్చే వారిని ప్రజలు నమ్మరు. అమరావతిలో ఇళ్ల పంపిణీని అడ్డుకుంది చంద్రబాబు కాదా?. బద్వేల్ తీర్పుతో చంద్రబాబు మైండ్ బ్లాక్ అయింది. పాదయాత్ర పేరిట అమరావతి జనాన్ని చంద్రబాబు రెచ్చగొడుతున్నారు. చంద్రబాబు తాపత్రయం అంతా కొంతమంది ప్రయోజనాల కోసమేనని" నందిగం సురేష్ దుయ్యబట్టారు. "బద్వేల్‌లో ఓడింది టీడీపీ, జనసేన కూడా. బీజేపీకి 21 వేల ఓట్లు ఎలా వచ్చాయనేది ఆలోచించాలి. చంద్రబాబు పరోక్షంగా సహకరించి ఓట్లు వేయించాడు. ఎన్నికకు దూరం అంటూనే బీజేపీ మద్దతు పలికి తన బుద్ధి ఏమిటో స్పష్టం చేశాడు. సీఎం వైఎస్ జగన్ ఓటు పులివెందులలో ఉంటే.. చంద్రబాబు, లోకేశ్ ఓట్లు హైదరాబాద్లో ఉన్నాయి. అమరావతిలో చంద్రబాబు బినామీలు కొనుగోలు చేశారు. తాను అనుకున్న బినామీ రాజధాని కోసం పేదలకు ఇళ్లు ఇస్తే మురికి కూపం అవుతుందన్నారు. అమరావతి శాశ్వత రాజధానిగా సీఎం నిర్ణయం తీసుకున్నారు. అన్నింటితో పాటు అభివృద్ధి చేస్తారు. అక్కడి వారిని రెచ్చగొట్టి చంద్రబాబు పాదయాత్ర చేయిస్తున్నారు. ఈ యాత్ర రాయలసీమ నుంచి కూడా వెళ్తుంది. వారికి ఏమి సమాధానం చెప్తారు" అంటూ సురేష్ ప్రశ్నించారు.

# ఇంటింటికీ వెళ్లి వ్యాక్సినేషన్ చేయాలి

## ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సర్వీసులు ఉపయోగించుకోవాలి

## పలు రాష్ట్రాల సిఎంలకు ప్రధాని మోడీ సూచన



న్యూఢిల్లీ,నవంబర్3(): ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్లు అందించాలని, రెండవ డోసు విషయంలో ఇదే విధంగా దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించారు. ఈ ప్రక్రియ కోసం నేషనల్ కాడేట్ కాప్స్, నేషనల్ సర్వీస్ స్కీమ్‌కు చెందిన సంస్థల సాయం పొందాలని సూచించారు. అనారోగ్యం, ఇతర సమస్యల కారణంగా కరోనా వ్యాక్సినేషన్ సెంటర్లకు ప్రజలు రాలేకపోవడంతో... గడపగడపకు వ్యాక్సిన్లు అందించేం దుకు అనుమతినివ్వాలని మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలు కేంద్రాన్ని కోరాయి. ఈ నేపథ్యంలో 50 శాతం కన్నా తక్కువ వ్యాక్సిన్ కవరేజ్ చేసిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులతో బుధవారం వర్చువల్‌గా సమావేశమైన ప్రధాని మోడీ మాట్లాడుతూ... 'వ్యాక్సినేషన్ సెంటర్లకు వచ్చి ప్రజలు టీకాలు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇకపై వ్యాక్సిన్లను తీసుకుని ప్రతి గడపకు వెళ్లండి. ఇంటింటికీ వ్యాక్సిన్లను అందించండి' అని వ్యాఖ్యానించారు. వ్యాక్సినేషన్ కవరేజ్ తక్కువగా ఉన్న జార్ఖండ్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, ఇతర రాష్ట్రాల్లోని 40 జిల్లాల మేజిస్ట్రేట్‌లు, ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఉచిత వ్యాక్సినేషన్ ప్రక్రియ భాగంగా ఓ రోజు 2.5 కోట్ల వ్యాక్సిన్లు అందించాం. ఇది మన దేశ సామర్థ్యం' అని మోడీ పేర్కొన్నారు. ఇప్పుడు మన ముందున్న లక్ష్యం 'ప్రతి ఇంటికి టీకా.. ఇంటింటికీ వ్యాక్సిన్' అని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంపై దృష్టిసారించాలని, ప్రతి గ్రామానికి ఓ విభిన్న స్ట్రాటజీని వినియోగించాలనుకుంటే, 25మందితో కూడిన బృందాలుగా ఏర్పాటు చేయాలని, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌ల సాయం తీసుకోవాలని సూచించారు.

# పాదయాత్ర మూడవరోజు

విజయవాడ అమరావతినే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ రాజధాని రైతులు, మహిళలు చేపట్టిన మహాపాదయాత్ర మూడో రోజుకు చేరుకుంది. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరుతో చేపట్టిన ఈ యాత్ర ఇవాళ గుంటూరు శివారు అమరావతి రోడ్డు నుంచి ప్రారంభమైంది. నేడు 10. 8 కిలోమీటర్ల మేర చేసే ఈ పాదయాత్ర గుంటూరు నగరంలో కొనసాగనుంది. మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులకు గుంటూరు నగరవాసులు సంఘీభావం తెలిపారు. యాత్రలో తెదేపా నేత ఆలపాటి రాజా, చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అమరావతి పరిరక్షణ సమితి, రాజధాని ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాత్ర ఇవాళ పుల్లడిగుంటలో ముగిసింది.

# ఎపిలో మొదలైన స్థానిక సందడి

## నెల్లూరు కార్పోరేషన్‌కు నామినేషన్లు షురూ

అమరావతి,నవంబర్3(: ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల పర్వం మొదలైంది. నెల్లూరు కార్పొరేషన్‌లో 9వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌తోపాటు 12 మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లోని 54 డివిజన్లు, 353 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. అలాగే 7 కార్పొరేషన్‌లు, 13 మునిసిపాలిటీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల మరణంతో ఖాళీ అయిన స్థానాలకు, ఈ ఏడాది మార్చిలో ఎన్నికలు జరగని డివిజన్లు, వార్డులకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నెల 15న వీటికి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. బుధవారం



నుంచి శుక్రవారం వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. శనివారం నామినేషన్ల పరిశీలన చేపడతారు. పోటీ చేయని అభ్యర్థులు సోమవారం మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. ఎన్నికలు జరిగే కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో 9,58,141 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,67,045 మంది పురుషులు కాగా 4,90,897 మంది మహిళలు. 199 మంది ఇతర ఓటర్లు. మొత్తం ఓటర్లలో 4,77,244 మంది నెల్లూరులో ఉండగా మిగిలినవారు ఇతర మునిసిపాలిటీల్లో ఉన్నారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు, కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, కొండపల్లి, గుంటూరు జిల్లా దాచేపల్లి, గురజాల, ప్రకాశం జిల్లా దర్శి, చిత్తూరు జిల్లా కుప్పం, కర్నూలు జిల్లా బేతంచర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురం, రాజంపేట, అనంతపురం జిల్లా పెనుకొండ మునిసిపాలిటీలు, నగర పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి.






# తెలుగు ప్రజలందరి జీవితాల్లో ఆనందాల వెలుగులు నింపాలి: సీఎం జగన్

## దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం వైఎస్ జగన్



తాడేపల్లి: దీపావళి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో దీపావళి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయంగా, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపు కునే ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల సిరులు కురిపించాలని అభిలషించారు. తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని సీఎం వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

# 'చంద్రబాబు దేవాలయాలను కూలిస్తే మా ప్రభుత్వం నిర్మిస్తోంది'



అమరావతి: దేవాలయశాఖలో వినూత్న మార్పులు తెస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల భూములు కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేవాలయాల అభివృద్ధికి సీఎం జగన్ నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. హైకోర్టు, ట్రిబ్యునల్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులను నియమిస్తున్నట్లు తెలిపారు .దేవాలయాల అభివృద్ధికి కూడా నాడు-నేడు విధానం రూపొందించామని మంత్రి వెల్లంపల్లి అన్నారు. అదే విధంగా ప్రతి దేవాలయంలోను గోశాలలను ఏర్పాటుచేస్తామని మంత్రి వెల్లంపల్లి స్పష్టం చేశారు. చంద్రబాబు దేవాలయాలను కూలిస్తే.. మా ప్రభుత్వం నిర్మిస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే 9 కొత్త దేవాలయాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రసాదం స్కీం ద్వారా ప్రముఖ దేవాలయాల అభివృద్ధి చేస్తున్నామని వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అధికారులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి: మంత్రి అవంతి

విశాఖ: పాడేరు ఐటీడీఏ పరిధిలో అభివృద్ధి పనులపై మంత్రి అవంతి శ్రీనివాస్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయాలు, ఆర్‌బీకేల నిర్మాణాలకు త్వరలో బిల్లులు మంజురు చేస్తామని మంత్రి అవంతి పేర్కొన్నారు. ఏజెన్సీలో ప్రతి గ్రామానికి రోడ్డు,విద్యుత్,తాగునీటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికారులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అదే విధంగా.. పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని మంత్రి అవంతి శ్రీనివాస్ రావు తెలిపారు.

# సంపాదకీయం

గురువారం 04 నవంబరు 2021

## చేదెక్కిన చక్కెర

నిత్యావసర సరుకులలో చక్కెర కూడా ఒకటి. అయితే ఇటీవల చక్కెర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి కారణం అనేకం ఉన్నాయి. పెరిగిన ధరలతో సామన్యులు ఇబ్బందిపడు తున్నారు. కొంతకాలంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. పెట్రోల్, డీజిల్ నుంచి కూరగాయల ధరలు కూడా పెరిగాయి. దీంతో చక్కెర ధర కూడా పెరిగింది. గత మూడు నెలల్లో కిలో చక్కెర ధర రూ.5 పెరిగింది. అయితే ఉత్పత్తి తగ్గడం వల్ల చక్కెర ధర పెరగలేదు. దీనికి వేరే కారణాలు ఉన్నాయి.వినియోగదారుల వ్యవహారాల శాఖ డేటా ప్రకారం.. దేశంలో చక్కెర ధర అక్టోబర్ 26, 2021 నాటికి కిలోకు రూ.43. అంతకుముందు కిలో ధర రూ.38 మాత్రమే ఉండేది. అంటే కిలో పంచదార ధర రూ.5 పెరిగింది. దేశంలో రికార్డు స్థాయిలో చక్కెర ఉత్పత్తి జరుగుతున్నా ధరలు మాత్రం తగ్గడం లేదు పెరుగుతున్నాయి. ఇటీవల షుగర్ మిల్లులు మొత్తం 72 లక్షల టన్నుల చక్కెరను విదేశాలకు పంపించాయి. ఇందుకోసం కంపెనీలకు ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల రూపాయల సబ్సిడీని ఇచ్చింది. విదేశాలకు చక్కెరను ఎగుమతి చేసేందుకు అయ్యే ఖర్చును భరించేందుకు మిల్లులకు ఈ సబ్సిడీని అందించారు. ఈ ఖర్చును భర్తీ చేయడానికి ప్రభుత్వం చక్కెర ధరలను పెంచింది .ప్రపంచంలోని అగ్రశ్రేణి ఎగుమతిదారులు ఇప్పుడు ఎక్కువ చెరకును ఇథనాల్‌గా మారుస్తున్నారు. ఇందులో చైనా మొదటి స్థానంలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో గ్లోబల్ మార్కెట్‌లో చక్కెర ధరలు నాలుగేళ్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. గోధుమపిండి, పంచదార, పప్పులు ఇతర నిత్యావసర వస్తువులు, సిమెంట్ సహా దాదాపు అన్నింటి ధరలూ ఆకాశాన్నంటాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఏడాది కాలంగా శ్రీలంకను ఆహార, ఆర్థిక సంక్షోభం కుదిపేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశ విదేశీ మారక ద్రవ్యం భారీగా పతనమైం ది. మరోవైపు కరోనా మహమ్మారి ఎఫెక్ట్‌తో ఎగుమతులు దెబ్బతిన్నాయి. ప్రత్యేకించి పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం పడింది దీంతో ఉన్న కాసిన్ని విదేశీ మారక నిల్వలను ఆదా చేసుకునే క్రమంలో దిగుమతులపై నిషేధం విధించింది. అయితే నిత్యావసర వస్తువులైన పప్పులు, పంచదార, గోధుమ పిండి, కూరగాయాలు వంటి వస్తువులకు కూడా శ్రీలంక దిగుమతులపైనే ఆధారపడాలి. ప్రభుత్వ నిషేధంలో ఆ వస్తువుల డిమాండ్, సరఫరా మధ్య తీవ్ర అంతరం ఏర్పడింది. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి,అధ్యక్షుడు రాజపక్స అధ్యక్షతన సమావేశమైన కేబినెట్.. ధరలపై నియంత్రణ ఎత్తివేయాలని నిర్ణయించింది. దీని వల్ల అక్రమ నిల్వలను బయటకు తీసుకురావొచ్చని, తద్వారా సరఫరా పెంచాలని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే నిత్యావసరాలపై ధరల నియంత్రణను తొలగిస్తున్నట్లు గత శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక సంక్షోభం నడుమ కొన్ని నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.పంచదార, ఉల్లిపాయలు, పప్పుల ధరలు కొన్ని నెలలుగా పెరుగుతూ వస్తున్నాయి.వేలో పతాకస్థాయికి చేరిన బియ్యం ధరలు.. ఆ తర్వాత మళ్లీ తగ్గుతూ వచ్చాయి. రిటైల్ ధరలపై ప్రభుత్వం నియంత్రణ విధించడమే దీనికి కారణం.వ్యాపారుల నుంచి ఆహార పదార్థాలు, నిత్యవసరాలను కొనుగోలుచేసి, తక్కువ ధరలకే ప్రజలకు అందించేందుకు అత్యవసర పరిస్థితి నిబంధనలు తోడ్పడుతున్నాయి.ఆహార పదార్థాల కొరతపై బీబీసీ అడిగిన ప్రశ్నలకు దేశ ఆర్థిక శాఖ స్పందిస్తూ... "ఇవన్నీ కృత్రిమంగా సృష్టిస్తున్న కొరతలే"అని చెప్పింది.కొందరు కావాలనే కొరత ఉందని చెబుతున్నారు. దీని వల్ల మార్కెట్‌లో ఆహారపు ధరలు పెరుగుతున్నాయి" అని పేర్కొంది.అన్ని వేళల్లోనూ అన్ని నిత్యవసర సరకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని మేం కచ్చితంగా చెప్పగలం" అనిశ్రీలంక ఆర్థిక శాఖ వెల్లడించింది.దీంతో ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి!

# బాబుకు కావాల్సింది రియల్ ఎస్టేట్ మాత్రమే

విజయవాడ నవంబర్ 3 (న్యూస్ పల్స్) అమరావతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు స్థానం లేదా..? అన్నీ అమరావతిలోనే పెట్టాలని బాబు పాదయాత్ర చేయిస్తాడా..!? అమరావతిలోని తన బినామీ భూములకు ధరలు పడిపోతున్నాయన్నదే బాబు బాధ అని వైకాపా ఎంపీ నందిగం సురేష్ విమర్శించారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. బాబు ప్రజా రాజధానిని కోరుకోలేదు. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు లేని అమరావతి కావాలనుకున్నాడు. బాబుకు కావాల్సింది స్టేట్ కాదు. రియల్ ఎస్టేట్ మాత్రమే. రాష్ట్రానికి గెస్టుగా వచ్చి వెళ్ళే బాబును రాష్ట్ర ప్రజలు గెస్టుగానే చూస్తున్నారు. అధికారం లేకపోతే.. చంద్రబాబుకు ఈ రాష్ట్రం కేవలం ఒక విడిది లాంటిది మాత్రమే. పాదయాత్ర వల్ల రాలసీమ, ఉత్తరాంధ్రలో గొడవలు జరిగితే.. వాటికి బాబు బాధ్యత వహిస్తాడా..? రాయలసీమకు వెళ్ళి మీకు రాజధాని ఇవ్వటానికి వీల్లేదు అని బాబు పాదయాత్ర చేస్తాడా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదవర్గాలవారు ఉంటే తాను కలలుగన్న అమరావతి మురికికూపంగా మారిపోతుందని చంద్రబాబు మాట్లాడాడు.. తమను వద్దు అనుకున్న చంద్రబాబు కూడా రాష్ట్రానికి అవసరం లేదని ఈ వర్గాలంతా ఏకమై ప్రతి ఎన్నికలోనూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తీర్పు ఇస్తున్నారు. జగనన్న నాయకత్వానికి జై కొడుతున్నారు. – అమరావతిలో శాసన రాజధాని ఉంటుంది. దానితోపాటే మిగతా నగరాల మాదిరిగానే సహజంగా అమరావతి అభివృద్ధి అవుతుంది. అయితే, ఇదే సమయంలో విశాఖపట్నానికి కార్యనిర్వాహక రాజధాని వస్తుందంటే... మొత్తంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందంటే.. దానిని బాబు ఎందుకు అడ్డుకున్నాడో ఆయనే చెప్పాలని అన్నారు. అలాగే, కర్నూలుకు హైకోర్టు వస్తూ ఉంటే ఎందుకు అడ్డుకున్నాడో కూడా ఆయనే చెప్పాలి. అమరావతిలో శాసన రాజధాని ఉండటానికి వీల్లేదని ఎవరూ అనటం లేదు. కానీ, రాయలసీమలో అభివృద్ధి ఉండకూడదని, ఉత్తరాంధ్రలో అభివృద్ధి ఉండకూడదని, అంతా తనకే, తన బినామీ భూముల రేట్ల కోసం కావాలని బాబు అడుగుతున్నాడు. దానికోసమే తిరుపతి యాత్ర మొదలు పెట్టించాడు. ఇది మిగతా ప్రాంతాల ప్రజల్ని అవమానించడం, రెచ్చగొట్టడం కాదా..? అమరావతిలో చంద్రబాబు తన బినామీలను కొంతమందిని పెట్టుకుని, వారితో కెమెరాల ఉద్యమం చేయిస్తూ, దానికి 300 రోజులు, 600 రోజులు అని డప్పాలు కొట్టుకుంటూ .. అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలంటూ తన బినామీల చేత యాత్రలు చేయిస్తున్నాడు. "మేము మాత్రమే బాగుండాలి.. మిగిలిన ప్రాంతాలవారు ఏమైపోయినా ఫర్వాలేదు" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు అనుకున్నట్టు, ఆయన అనుకున్న ప్రాంత్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగాలని, ఇక్కడ తన దాయాదులను కొంతమందిని పెట్టుకుని యాత్రలు అంటూ హడావుడి చేస్తున్నాడని విమర్శించారు.

# రైతులను దొంగల్లా చూస్తున్నారు

విజయవాడ నవంబర్ 3 (న్యూస్ పల్స్) రైతులను దొంగల్లా చూసిన దేశంలో ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకి రైతులే వెన్నెముక...జగన్ ఆ వెన్నెముక లేకుండా చేస్తున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. భూగర్జ జలాలు పెంపొందించి కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు నీరు చెట్టుకి శ్రీకారం చుట్టారు. వైయస్ జలయజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేశారు, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ కాంట్రాక్టర్లు, బినామీల పేర్లతో కోట్ల? రూపాయలు దోచుకున్నారు. జగన్ పాలనలో సాధించిన వ్యవసాయరంగం సాధించిన ప్రగతి రైతు ఆత్మహత్యలో 3 వస్థానం, కౌలు రైతు? ఆత్మహత్యల్లో 2 వస్థానం.ప్రతిపక్షంలో ఉన్నపుడు రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలు రైతులున్నారన్న జగన్ 40 వేల మందికే రైతు భరోసా ఇస్తున్నారు? నీరు చెట్టు పనులు చేసిన రైతులకు టీడీపీ ముద్ర వేసి రూ. 1700 కోట్లు ఇవ్వకుండా జగన్ రెడ్డి రైతుల్ని వేధిస్తున్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రాష్ట్రం?లో ఎక్కడెక్కడ బాక్సైట్, గ్రావెల్, ఇసుక ఉందో సర్వేలు చేసి రాష్ట్రాన్ని దోచుకుంటే చంద్రబాబు నాయుడు భూగర్భ జలాలు కొరత ఎక్కడ ఉందో సర్వే చేయించి భూగర్భ జలాలు పెంచారు. జగన్ చేతాకని పాలనతో వందల టీఎంసీల నీరు సముద్రం పాలు చేశారు, తెలంగాణ అధిక వాటా వాడుకుంటున్నా నోరు మెదపటం లేదు? వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని నీరుచెట్టు ద్వారా రూ. 4851 కోట్లతో 7 లక్ష ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాం. జగన్ రెండున్నరేళ్లలో ఒక్క చెకె డ్యాం అయినా నిర్మించారా?ఒక్క చెరువులోనైనా తట్టెడు మట్టి తీసారా? ఒక్క ఎకరాకు అయినా ఆయకట్టు స్తిరీకరించారా? చంద్రబాబు హయాంలో వ్యవసాయం, నీటి నిర్వహణలో ప్రధమం స్థానంలో ఉన్న రాష్ట్రం నేడు అధమ స్థాయికి దిగజారింది – దీనికి కారణం, జగన్ రెడ్డి దోపిడి, అరాచక పాలన అని అన్నారు. జగన్ రెడ్డి దేశంలో గంజాయి పెంపకంలో రాష్ట్రాన్ని ప్రధమ స్థానంలో నిలిపారు. నీరు చెట్టులో అవినీతి అంటూ జగన్ ప్రచారం చేశారు, ఆయన ప్రభుత్వం వేసిన ఎంక్వైరీ కమిటీ ఎలాంటి అవినీతి లేదని తేల్చింది. పనులు జరిగిన 2 ఏళ్లలోపు విచారణ జరగాలి. కానీ 4 ఏళ్ల తర్వాత విచారణ చేసే అధికారం జగన్ కి ఎవరిచ్చారు? నీరు చెట్టు పనుల్లో ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇచ్చే అధికారులపై రాబోయే రోజుల్లో చర్యలు తప్పవు.జగన్ రెడ్డి తన నిర్ణయం మార్చుకుని నీరు చెట్టు పనుల చేసిన వారికి బిల్లులు చెల్లించాలని అన్నారు.

# అతీగతీ లేకుండా ఆంధ్ర




విజయవాడ, నవంబర్ 3 (న్యూస్ పల్స్) ఆంధ్రులు ఆరంభ శూరులు అని అంటారు. దాని పక్కనే అనైక్యత అని కూడా రాసుకోవాలేమో. ప్రత్యేక హోదా ఏపీకి ఇస్తామని విభజన చట్టంలో పెట్టి మరీ తరువాత తుంగలో తొక్కారు. రెండు జాతీయ పార్టీలు ఏపీని నిలువునా ముంచేశాయి. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా పోలవరాన్ని జాతీయ ప్రాజెక్ట్ గా చట్టంలో పెట్టారు. దాంతో ఏపీ వ్యవసాయ రాష్ట్రంగా అయినా ముందుకు సాగుతుందన్న ఆశలు అందరిలో కలిగాయి. ఆరేళ్ళు గడిచాక రెండు ప్రభుత్వాలు ఏపీలో మారాక కేంద్రంలోని మోడీ సర్కార్ అడ్డం తిరిగింది. మేము 2014 నాటి బడ్జెట్ అంచనాలే కట్టుబడి ఉంటామని అంటోంది. అదే జరిగితే ఏపీకి పోలవరం టాటా చెప్పినట్లే మరి.పోలవరం ప్రస్తుత అంచనా 55 వేల కోట్లు. అందులో కేంద్రం ఒప్పుకున్న 20 వేల కోట్లు తీసేస్తే కచ్చితంగా 35 వేల కోట్లు రాష్ట్రం నెత్తిన పడుతుంది. ఈ మొత్తం అంతా పునరావాస ప్యాకేజి కే అవుతుంది. ఇంత పెద్ద ఎత్తున మొత్తం ఖర్చు చేయాలంటే రాష్ట్రానికి సాధ్యమవుతుందా? అన్నది పెద్ద చర్చ. మరో వైపు చూసుకుంటే అన్నీ అనుకూలిస్తే వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేయాలని జగన్ సర్కార్ ఆలోచిస్తోంది. నాటికి ప్రాజెక్ట్ అంచనా వ్యయం మరింత పెరుగుతుంది అన్నది కూడా నిజం. మరి ఆ మొత్తం ఎవరు భరిస్తారు. కేంద్రం అయితే 2014 దగ్గరే ఆగిపోయింది కదా.అమరావతిలో అవినీతి జరిగింది అని వైసీపీ ప్రచారం చేసింది. మూడు రాజధానులను ముందుకు తెచ్చింది. దీంతో రాజధాని కథ ఎటూ కాకుండా పోయింది. దాంట్లో కేంద్ర సాయం ఎంత ఇవ్వాలన్నది ఇప్పటికీ లెక్క తేలలేదు. రాజధాని నిర్మాణానికి అంతా ఇచ్చేశామని బీజేపీ పెద్దలు మరోవైపు చెబుతున్నారు. కానీ అడిగే సీన్ లేకుండా రాజధాని రచ్చ ఏపీలో రెండు ప్రధాన పార్టీల మధ్యన సాగుతోంది. ఇక పోలవరం నిధులను టీడీపీ నేతలు ఏటీఎం మాదిరిగా చేసుకుని పూర్తిగా తినేశారని ప్రచారం చేసింది వైసీపీ. ఇపుడు బీజేపీ నేతలు కూడా అదే నమ్ముతున్నారు. బీజేపీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అయితే పోలవరంలో భారీ ఎత్తున అవినీతి జరిగింది విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ విధంగా కొత్త తగవులోకి నెట్టేసి పోలవరం నిధులు పూర్తిగా ఇవ్వకుండా కేంద్రం తప్పించుకుంటోంది అంటున్నారు. వైసీపీ టీడీపీ మీద రాజకీయ కక్షతో చేసిన అతి ప్రచారం చివరికి బీజేపీకే మేలు జరిగేలా ఉందని చెబుతున్నారు.ఇపుడున్న పరిస్థితిలో ఏపీని చూసి పగ వాడు కూడా జాలి పడాల్సిందే మరి. రెండు ప్రాంతీయ పార్టీల మధ్య వ్యక్తిగత స్థాయిలో సాగుతున్న వివాదం పుణ్యమాని అయిదు కోట్ల ఆంధులకు తీరని అన్యాయం జరిగిపోయింది అన్నది కళ్ళకు కనిపిస్తోంది. హోదా ఇస్తే పరిశ్రమలు చాలా వచ్చి ఏపీ ముందుకు వెళ్ళేది. ఇక పోలవరం పూర్తి అయితే రాష్ట్ర ప్రగతి గతి మారేది. కానీ ఇపుడు ఈ రెండు హామీలను తనకు అనుకూలంగా చేసుకుని కేంద్రంలోని మోడీ సర్కార్ ఏపీ ప్రయోజనాలతోనే చెలగాటమాడుతోంది. ఇప్పటికైనా రాష్ట్రం కోసం వైసీపీ టీడీపీ సహా అంతా కలసి అఖిలపక్షంగా ఏర్పడి కేంద్రం మీద వత్తిడి తెస్తేనే ఆంధ్రా బాగు పడుతుంది. లేకపోతే మాత్రం బీజేపీ రాజకీయమే గెలుస్తుంది. ఇంతకీ అన్ని రాజకీయ పార్టీలు ఏపీలో కలవడం జరిగే పనేనా.

## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

### అండగా ఉంటామని భరోసా

### జిల్లా ఎస్.పి అన్బురాజన్

కడప నవంబర్ 3: రిమ్స్ అవుట్ పోస్ట్ లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ పి. మధుసూదన్ రాజు సతీమణి నాగేంద్రమ్మకు పోలీస్ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కు ను బుధవారం జిల్లా ఎస్.పి కె.కె.ఎన్ అన్బురాజన్ జిల్లా పోలీస్ కార్యాలయం లో అందచేశారు. ఈ సందర్భంగా ఎస్.పి దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, పోలీసు శాఖ ఎప్పటికీ వారి సేవలను గుర్తుంచుకుంటుందన్నారు. కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, జిల్లా పోలీస్ కార్యాలయం ఎ.ఎ.ఓ బి. కృష్ణుడు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ పాల్గొన్నారు.

# తమ్ముళ్ల లొల్లికి చెక్ పడేది ఎప్పుడు

విజయవాడ, నవంబర్ 3, (న్యూస్ పల్స్) బెజవాడ టీడీపీ లో కమిటి చిచ్చు రేపుతోంది. నేతల వర్గపోరుతో పార్టీ కమిటీ ప్రకటన వాయిదా పడుతూ వస్తోంది. ఇపుడు ప్రకటించిన కమిటీలో బెజవాడ నేతలకు ప్రాధాన్యం ఇవ్వలేదని నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమలో ఎంపీ నాని జోక్యం చేసుకోవడంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బెజవాడ టీడీపీ లో వర్గపోరు సమసి పోలేదు. కార్పొరేషన్ ఎన్నికల్లో బహిర్గతం అయిన నేతల మధ్య విభేదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే బోండా ఉమ, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, ఎంపీ కేశినేని నాని మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. కార్పొరేషన్ ఎన్నికల్లో సీట్ల పంపిణీ, ప్రచారంలో తారాస్థాయికి చేరాయి. ఈ ముగ్గురు నేతలు.. చంద్రబాబు ప్రచారంలో కేశినేని నాని పాల్గొంటే తాము రామని తేల్చిచెప్పారట. దీంతో నాని లేకుండానే చంద్రబాబు ప్రచారం జరిగింది. ఆ ఎన్నికల్లో టీడీపీ దారుణంగా ఓటమి పాలైంది.అయితే, తాజాగా విజయవాడ పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి నెట్టెం రఘురాం ను చంద్రబాబు నియమించారు. నేతల మధ్య విభేదాలతో కమిటి ప్రకటించ కుండా ఇంతకాలం వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకు కమిటి ప్రకటించారు. అయితే, ప్రధాన కార్యదర్శి పదవిపై పోటీ నెలకొంది. పతావుల్లా కు ఇవ్వాలని ఎంపీ నాని పట్టుబట్టగా.. ఎరుబోతు రమణారావు కు ఇవ్వాలని బోండా ఉమ, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా పట్టుబట్టారు. చివరికి వీరెవరికీ కాకుండా.. తిరువూరుకు చెందిన మునెయ్య ను నియమించారు. పతావుల్లా ను మైనార్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా నియమించారు. బెజవాడ టీడీపీ నేతల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరడానికి ప్రధాన కార్యదర్శి పదవే కారణం. ఆ పదవిని ఇప్పుడు తిరువూరు నేతకు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.కాగా, బెజవాడ పార్లమెంట్ టీడీపీ కమిటీ ప్రకటన.. అసంతృప్తి జ్వాల రగిలిస్తోంది. విజయవాడ పార్లమెంట్ కమిటీలో ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ ఏర్పడింది. దీంతో కమిటీ ప్రకటన నెలల తరబడి వాయిదా పడుతూ వచ్చింది. ఎంపీ నాని తన అనుచరుడు పథావుల్లా కు ఇవ్వాలని పట్టుబట్టారు. బోండా ఉమ, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా లు మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణారావు కు ఇవ్వాలని అధిష్టానానికి సిపార్సు చేశారు. ఈ పదవి విషయంలోనే.. నేతల మధ్య ఆధిపత్య పోరు తీవ్రమైంది. చివరికి మొన్న ప్రకటించిన కమిటీలో ఇరువర్గాలు సూచించిన నేతలకు ఇవ్వకుండా తిరువూరు నేతకు ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. దీనిపై ఎరుబోతు రమణా రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ళుగా పార్టీని నమ్ముకున్న తనకు ఈ పదవి ఇవ్వకపోవడం బాధాకరమని, పార్టీ కార్యాలయాలు దాటని, నేతల దగ్గర గుమస్తాలుగా పనిచేసే వారికి పదవులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెజవాడ టీడీపీ లో ప్రధాన కార్యదర్శి పదవికి అర్హులే లేరా? అని ఇన్ డైరెక్టుగా ఎంపీ నానిపై విమర్శలు చేశారు. తనకు కేటాయించిన అధికార ప్రతినిధి పదవి తీసుకోనని.. పార్టీ లోనే కొనసాగుతానని రమణారావు తెలిపారు.పశ్చిమ నియోజకవర్గానికి ఎనిమిది పదవులు వస్తే.. బుద్దా వెంకన్న, నాగుల్ మీరా వర్గానికి నాలుగు పదవులు, ఎంపీ నాని వర్గానికి నాలుగు పదవులు వచ్చాయి. తమ నియోజకవర్గాల్లో ఎంపీ నాని జోక్యం చేసుకోవడాన్ని ఈ ముగ్గురు నేతలు వ్యతిరేకిస్తున్నారు. తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా.. పార్టీలో కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఈ ముగ్గురు నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న పరిణామాలు జీర్ణించుకోలేక వీరు తమ అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం తీరు ఇలాగే కొనసాగితే కష్టమనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి బెజవాడ టీడీపీ భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

## కుప్పంలో టీడీపీ లెక్కలు....

తిరుపతి, నవంబర్ 3, (న్యూస్ పల్స్) ఏపీలో మిగిలిపోయిన పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం సిద్ధమైంది. గత మార్చిలోనే స్థానిక పోరు జరిగిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు కొన్ని స్థానాలకు ఎన్నిక వాయిదా పడింది?అలాగే కొన్ని చోట్ల అభ్యర్ధులు చనిపోయారు?దీంతో ఆ స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా 69 పంచాయితీలకు, 533 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు?అదే రోజు కౌంటింగ్ జరగనుంది. ఇక 15వ తేదీన నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు 12 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 6 కార్పోరేషన్‌ల పరిధిలోని 10 డివిజన్‌ల్లో,12మున్సిపాల్టీల్లోని13వార్డుల్లో ఎన్నికలు జరపనున్నారు.17నకౌంటింగ్.ఇక16వతేదీన187 ఎంపిటిసిల కు, 16 జెడ్‌పిటిసిలకు ఎన్నిక జరగనుంది. 18న కౌంటింగ్. అయితే ఈ ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ క్లీన్‌స్వీప్ సత్తా చాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో క్లీన్‌స్వీప్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే గత మార్చిలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో దాదాపు క్లీన్ స్వీప్ చేసేసింది. ఏదో ఒక తాడిపత్రి మున్సిపాలిటీని మాత్రం టీడీపీ గెలుచుకుంది. కానీ ఈ సారి అన్నీ వైసీపీనే గెలుచుకునేలా ఉంది. నెల్లూరుతో కార్పొరేషన్‌తో పాటు, ఆకీవీడు, జగ్గయ్యపేట, కొండపల్లి, దాచేపల్లి, గురజాల, దర్శి, బుచ్చిరెడ్డిపాలెం, కుప్పం, బేతంచర్ల, కమలాపురం,రాజంపేట, పెనుకొండ మున్సిపాలిటీల్లో వైసీపీ హవా కొనసాగేలా ఉంది.ఇక ఇందులో కుప్పం మున్సిపాలిటీ ఎన్నికపై అందరి దృష్టి ఉంది. ఎందుకంటే అది చంద్రబాబు?సొంత నియోజకవర్గం కాబట్టి. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలోని పంచాయితీ, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో వైసీపీ వన్ సైడ్ గా విజయాలు సాధించింది.

# విజయనగరంలో మూతపడనున్న పరిశ్రమలు

విజయనగరం, నవంబర్ 3, (న్యూస్ పల్స్) విజయనగరం జిల్లాలో ఉన్న కొద్దిపాటి పరిశ్రమలపైనా మాంద్యం ప్రభావం తీవ్రంగా పడింది. కరోనాతో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు మూతబడ్డారు. దీంతో, వందలాది మంది కార్మికులు రోడ్డునపడ్డారు. మరికొన్ని పరిశ్రమలు ఉత్పత్తిని తగ్గించుకుంటున్నాయి. ఇవే పరిస్థితులు కొనసాగితే మరిన్ని పరిశ్రమలు మూతబడి, ఇంకొంతమంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. జిల్లాలో ముఖ్యంగా 'ఫెర్రో ఎల్లాయిస్, పెంకుల పరిశ్రమలపై మాంద్యం ప్రభావం తీవ్రంగా ఉంది.గరివిడి, గుర్ల, మెరకముడిదాం, బొబ్బిలి, కొత్తవలస ప్రాంతాల్లో 18 ఫెర్రో పరిశ్రమలు ఉండేవి. గత నాలుగేళ్లలో నాలుగు పరిశ్రమలు మూతబడ్డాయి. మాంద్యం ప్రభావంతో గత నాలుగు నెలల్లో మరో నాలుగు పరిశ్రమలను వేశారు. తాజాగా మూతబడిన వాటిలో మెరకముడిదాం మండలంలోని ఆంధ్రా ఫెర్రో, గుర్లలోని ఎఎస్‌వి పరిశ్రమలు, బొబ్బిలిలోని సిరీ, యోనా పరిశ్రమలు ఉన్నాయి. దీంతో, సుమారు వెయ్యిమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. తిరుగుతున్నవి పది ఫ్యాక్టరీలు కూడా సగానికిపైగా ఉత్పత్తులు తగ్గించుకున్నాయి. ఫేకర్ పరిశ్రమ మూత దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. విశాఖ స్టీల్‌ప్లాంటుతో పాటు కోల్‌కత్తా, బిలారు, రాయపూర్ వంటి ప్రాంతాలకు ఫెర్రోఎల్లాయిస్ ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి. భవన నిర్మాణం సంక్షోభం కారణంగా విశాఖ స్టీల్‌ప్లాంట్లు కూడా ఉత్పత్తిని తగ్గించుకుంది. దీంతో, ఫెర్రో ఉత్పత్తులకు తగిన ధర పలకడం లేదు. దీంతో, ఒక్కో ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలో రెండు వేల నుంచి మూడు వేల టన్నుల ఉత్పత్తులు మూలుగుతున్నాయి. అంతర్జాతీయంగా కూడా డిమాండ్ లేక విదేశీ ఆర్డర్లు తగ్గడంతో నిల్వలు పేరుకుపోయి పెర్రో పరిశ్రమలు సంక్షోభంలో పడ్డాయి.కొత్తవలస మండలంలోని లక్ష్మీటైల్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో ఒకప్పుడు రోజుకు 200 మంది కార్మికులు పని చేసేవారు. నేడు ఏడుగురు కార్మికులతో ఫ్యాక్టరీ నడుస్తోంది. అదీ ఆర్డర్ ఉన్నప్పుడే పరిశ్రమలో ఉత్పత్తి జరుగుతోంది. ఆర్డరు లేకపోతే ఉత్పత్తిని నిలిపేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు వరకు 50 శాతంపైనే జరిగిన ఉత్పత్తి నేడు ఒక్కసారిగా 20 శాతానికి పడిపోయింది. ఆగస్టులో కేవలం రూ.30 వేలు విలువైన ఉత్పత్తి కూడా జరగక కరెంటు బిల్లులు కూడా కట్టుకోలేక ఈ పరిశ్రమ యాజమాన్యం అవస్థలు పడుతోంది. రాష్ట్రంలో గతంలో 117 పెంకుల ఫ్యాక్టరీలు ఉండేవి. ఒక్క కొత్తవలసలోనే 27 ఫ్యాక్టరీలు నడిచేవి. ఉత్తరాంధ్రతోపాటు ఉత్తరప్రదేశ్, కేరళ, తమిళనాడు, ఒడిశా వంటి రాష్ట్రాలకు అక్కడ నుంచి ఉత్పత్తులు ఎగుమతి అయ్యేవి. ప్రభుత్వాల విధానాల కారణంగా కొత్తవలసలోని 21 పెంకుల ఫ్యాక్లరీలు గతంలోనే మూతబడ్డాయి. మాంద్యం ప్రభావంతో ఈ ఏడాది మరో మూడు ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. వాటిలో రాజేంద్ర టైల్స్, ఎస్‌విఎల్ఎన్ ట్రేడర్స్, డాల్ఫిన్ టైల్స్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయారు.

# బద్వేలులో ఓడిపోయిన టీడీపీ

కడప, నవంబర్ 3, (న్యూస్ పల్స్) బద్వేలు ఉపఎన్నిక పోరులో వైసీపీ- బీజేపీలు తలపడితే? మధ్యలో టీడీపీ నష్ట పోయిందనే చెప్పాలి. అదేంటి పోటీ చేయని టీడీపీ ఎలా నష్టపోతుం దని అంతా అనుకోవచ్చు. ఇక్కడే ఒక లాజిక్ ఉంది?సరే బద్వేలులో వైసీపీ దాదాపు 90 వేల ఓట్లపైనే మెజారిటీతో బీజేపీపై గెలిచింది. సరే ఇక్కడ గెలిచింది వైసీపీ, ఓడింది టీడీపీ?.కానీ ఫలితాన్ని?ఇప్పుడు ఉపఎన్నిక ఫలితాన్ని ఒక్కసారిగా నష్టపోయింది మాత్రం టీడీపీనే.అది ఎలా అంటే గత ఎన్నికల చూసుకుంటే?గత ఎన్నికలో వైసీపీకి దాదాపు 95 వేల ఓట్లు వచ్చాయి?అలాగే టీడీపీకి 50 వేల ఓట్ల వరకు వచ్చాయి. అదేవిధంగా కాంగ్రెస్‌కు దాదాపు 2300 ఓట్లు, బీజేపీకి 735 ఓట్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేదు. అంటే టీడీపీ ఓటర్లు మామూలు న్యూట్రల్‌గా ఉండిపోవాలి?లేదా ఎవరికి వారు కావల్సిన వాళ్ళకు ఓట్లు వేయాలి?కాకపోతే ఇక్కడ ప్రత్యర్థిగా ఉన్న వైసీపీకి ఓటు వేయడానికి ఆసక్తి చూపరు.కానీ టీడీపీ చేసిన ఒక మిస్టేక్ వల్ల?బద్వేలులో టీడీపీ ఓట్లు నాలుగు రకాలుగా చీలిపోయాయని చెప్పాలి. టీడీపీ?పరోక్షంగానే కాదు?ప్రత్యక్షంగా బీజేపీకి సపోర్ట్ ఇచ్చారని అర్థమైంది. అలాగే ఎలక్షన్ సమయంలో పోలింగ్ బూతుల్లో బీజేపీ ఏజెంట్లు టీడీపీ నేతలు పనిచేశారు. ఇలా టీడీపీ నేతలు బీజేపీ వైపుకు వెళ్ళడంతో బద్వేలులో ఉన్న మెజారిటీ దళిత ఓటర్లు.. వైసీపీ వైపుకు వెళ్లారు. అలాగే కొందరు బీజేపీకి?మరికొందరు కాంగ్రెస్ వైపు కూడా మొగ్గు చూపారని తెలుస్తోంది. అయితే ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లు ఓడిపోయాయిగానీ, నష్టపోలేదు.ఎందుకంటే గత ఎన్నికల్లో బీజేపీకి 735 ఓట్లు పడితే?ఇప్పుడు 21 వేల ఓట్లు పైనే పడ్డాయి. అలాగే కాంగ్రెస్‌కు 2300 వరకు ఓట్లు పడితే..ఇప్పుడు 6 వేల ఓట్లు పైనే పడ్డాయి. అంటే టీడీపీ ఓట్లు?వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్‌లు పంచుకున్నాయి. ఆఖరికి కొందరు టీడీపీ మద్ధతుదారులు నోటాకు కూడా వేసినట్లు తెలిసింది. అందుకే గతంలో కంటే నోటా ఓట్లు ఇప్పుడు బాగా పెరిగాయి. అప్పుడు 2 వేల ఓట్లు వరకు పడితే..ఇప్పుడు 4 వేల ఓట్లు వరకు వచ్చాయి. మొత్తానికైతే బద్వేలులో బొక్క పడింది టీడీపీకే.లా టీడీపీ?బీజేపీకి సహకరించడంతో?టీడీపీలో ఉన్న దళిత ఓటర్లు వైసీపీ వైపుకు వెళ్లారు. దీంతో వైసీపీకి భారీ మెజారిటీ దక్కింది. టీడీపీ సహకరించినా సరే బీజేపీకి 21 వేల ఓట్లు మాత్రమే పడ్డాయి. అటు కాంగ్రెస్‌కు దాదాపు 6 వేల ఓట్లు వరకు పడ్డాయి. అంటే ఇక్కడ పరోక్షంగా నష్టపోయింది టీడీపీనే. ఎందుకంటే గత ఎన్నికల్లో వైసీపీకి 95 వేల ఓట్లు రాగా, టీడీపీకి 50 వేల ఓట్లు వచ్చాయి. అప్పుడు బీజేపీకి కేవలం 735 ఓట్లు, కాంగ్రెస్‌కు 2337 ఓట్లు వచ్చాయి. అంటే ఇప్పుడు బీజేపీకి పడిన ఓట్లు టీడీపీవే అని అర్థమవుతుంది. అటు కొందరు కాంగ్రెస్ వైపు కూడా మొగ్గు చూపారని తెలుస్తోంది. కానీ బీజేపీకి సహకరించడంతో కొంత టీడీపీ ఓటర్లు వైసీపీ వైపుకు వెళ్ళిపోయారు. అంటే మొత్తానికి చూసుకుంటే బద్వేలులో వైసీపీ భారీ విజయం సాధిస్తే?పరోక్షంగా టీడీపీ చిత్తు అయిందనే చెప్పాలి. కాస్త బీజేపీకే ప్లస్ అయినట్లు ఉంది.

# వైసీపీ కష్టానికి తగ్గ ఫలితం



కడప, నవంబర్ 3, (న్యూస్ పల్స్) కడప జిల్లా బద్వేల్ ఉప ఎన్నికను వైసీపీ తేలిగ్గా తీసుకోలేదు. ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అధికార పార్టీ వైసీపీ కేడర్ పనిచేసింది. అన్ని వర్గాలను కలుపుకుని వైసీపీ నేతలు భారీ విజయం కోసం కృషి చేశారు. ద్వేలు ఉప ఎన్నికల్లో వైసీపీ భారీ మెజారిటీ సాధించింది. ఇంచుమించు లక్ష మెజారిటీని సాధించింది. ఇంత మెజారిటీ కేవలం జగన్ క్రేజ్ వల్లనే వచ్చిందా? సిట్టింగ్ ఎమ్మెల్యే మరణించడంతో ఆయన సతీమణి పోటీ చేయడంతో సానుభూతితో వచ్చిందా? తెలుగుదేశం పార్టీ చేతకానితనం వల్ల వచ్చిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ నేతలు తొలి నుంచి తమకు లక్ష మెజారిటీ వస్తుందని చెబుతూ వస్తున్నారు. 1,47 వేల ఓట్లు పోలయ్యాయి. ఇందులో లక్ష పైగా ఓట్లను బీజేపీ దాదాపుగా సాధించింది.వైసీపీ అంచనాలకు తగినట్లుగానే దాదాపుగా అటు ఇటుగానే వచ్చింది. దీంతో వైసీపీ నేతల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. 2019 ఎన్నికల్లో పులివెందులలో జగన్ కు వచ్చిన మెజారిటీని మించి ఇక్కడ సాధించారు. బద్వేలు ఉప ఎన్నికను తొలి నుంచి వైసీపీ నిర్లక్ష్యం చేయలేదు. వైసీపీ అభ్యర్థిగా దాసరి సుధనే జగన్ నిర్ణయించడం కూడా కొంత అనుకూలంగా మారింది. దీంతో పాటు తన సంక్షేమ పథకాలకు జనం సంతృప్తిని ఈ ఎన్నిక ద్వారా జగన్ చూసుకోవాలనుకున్నారు. అందుకే పెద్దయెత్తున మంత్రులను, ఎమ్మెల్యేలను బద్వేలు ఉప ఎన్నిక ప్రచారంలోకి దించారు.అయితే ఇదే సమయంలో జగన్ పెట్టుకున్న టార్గెట్ రీచ్ కాకుండా ఉండాలంటే టీడీపీ పోటీ చేయాల్సి ఉంది. ఇక్కడ టీడీపీ పోటీ చేయకపోవడంతో వైసీపీ నెత్తని పాలు పోసినట్లయింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న టీడీపీ ఈ ఉప ఎన్నికతో తన ఓటు బ్యాంకును తానే చెల్లాచెదురు చేసుకున్నట్లయింది. అదే టీడీపీ బరిలో ఉండి ఉంటే ఇంత భారీ స్థాయి మెజారిటీ వచ్చేది కాదు. అధికార పార్టీని కొంత ఆలోచనలో పడేసినట్లయ్యేది.కానీ చంద్రబాబు ఈ ఉప ఎన్నికలోనూ వ్యూహాత్మక తప్పిదం చేశారు. వైసీపీకి మరో మూడేళ్ల పాటు చెప్పుకునే అవకాశాన్ని కల్పించారు. జనం జగన్ వెంటే ఉన్నారన్నది మరోసారి బద్వేలు ఉప ఎన్నిక ఫలితం ద్వారా స్పష్టమయింది. ఇప్పటి వరకూ చంద్రబాబు చెబుతున్నట్లుగా ప్రభుత్వ వ్యతిరేకత బద్వేలు ఎన్నికలో ఎంతమాత్రం కన్పించలేదు. ఈ అవకాశాన్ని చంద్రబాబు జగన్ కు కల్పించారనుకోవాల్సిందే. తప్పుల మీద తప్పులు చేస్తూ చంద్రబాబు జగన్ కు అడ్డంగా దొరికిపోతున్నారు.:ఎక్కడ కూడా ఏ వర్గాన్ని వదిలిపెట్టకుండా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.అటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రచారానికి వెళ్లకపోయినా ప్రతి కుటుంబానికి లేఖ రాశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను వివరిస్తూ ప్రజల ఆశీస్సులు కావాలని సీఎం లేఖలో కోరారు.అటు టీడీపీ మొదట పోటీ చేస్తామని అభ్యర్థి పేరు ప్రకటించి, ఆ తర్వాత పోటీ నుంచి తప్పుకుంది. అటు, జనసేన పోటీ చేయడం లేదని చెబుతూనే బీజేపీకి మద్దతు ప్రకటించింది. దీంతో బీజేపీ పోటీ చేసినా, ఓటర్లు వైసీపీ వైపుకే మొగ్గు చూపారు. దీంతో ప్రత్యక్షంగా జనసేన, పరోక్షంగా టీడీపీ బద్వేల్‌లో బీజేపీకి మద్దతు తెలిపినా, వైసీపీ అభ్యర్థి భారీ ఆధిక్యంతో గెలుపొందారు.చివరి వరకు మిగతా పార్టీలు ఉప ఎన్నికల్లో పోటీపై డైలమాలో పడటంతో వైసీపీ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. వైసీపీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా ఈ ఉప ఎన్నికల్లో ప్రభావం చూపించాయి. దీంతో 90 వేల 590 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు వైసీపీ అభ్యర్థి సుధ. గత ఎన్నికల కంటే ఈసారి వైసీపీ భారీగా ఓట్ల శాతాన్ని రాబట్టింది.

# విశాఖ కేంద్రంగా ప్రతిపక్షాల యాక్షన్ ప్లాన్

విశాఖపట్టణం, నవంబర్ 3, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో ఏదొక సమస్య రావడం దానిపై ప్రతిపక్షాలు పోరాటం చేయడం మామూలే. అయితే ఆ సమస్యల ద్వారా రాజకీయం చేసి అధికార పార్టీని దెబ్బకొట్టి లబ్ది పొందాలనేది ప్రతిపక్ష పార్టీల రాజకీయం. ఇక వారికి చెక్ పెట్టి, అసలు రాష్ట్రంలో ఎలాంటి సమస్యలు లేవని చెబుతూ రాజకీయం చేసి లబ్ది పొందాలని అధికార పార్టీ చూస్తోంది.అయితే ఇంతకాలం ప్రతిపక్ష నేత చంద్రబాబు?జగన్ టార్గెట్‌గా రాజకీయం చేశారు. అలాగే జగన్ కూడా బాబుకు చెక్ పెట్టడమే లక్ష్యంగా పనిచేశారు. కానీ ఇప్పుడు రాజకీయం కాస్త మారింది. ఫీల్డ్ లోకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చారు. ఆయన ఈ మధ్య ప్రజా సమస్యలపై తీవ్రంగా గళం విప్పుతూ?జగన్‌ని టార్గెట్ చేసి విమర్శలు గుప్పిస్తున్నారు.కాకపోతే మరో బలమైన పక్షంగా ఉన్న టీడీపీపై ఎలాంటి విమర్శలు చేయడం లేదు. ఇదే సమయంలో వైసీపీ నేతలు ఏమన్నా..పవన్‌కు కౌంటర్లు ఇవ్వాలని చూస్తే?పవన్‌కు టీడీపీ సపోర్ట్‌గా వచ్చేస్తుంది. ఇటు సేమ్ సీన్?బాబుకు పవన్ సపోర్ట్‌గా వచ్చేస్తున్నారు. అయితే తాజాగా సేమ్ సీన్ మళ్ళీ జరుగుతుంది. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గళం విప్పిన పవన్?కేంద్రంలోని బీజేపీపై పోరాటం చేయకుండా రాష్ట్రంలోని వైసీపీపై విమర్శలు చేశారు. వైసీపీ పోరాటం చేయాలని, అలాగే అఖిలపక్షాన్ని వారం రోజుల లోపు ఢిల్లీకి తీసుకెళ్లాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.పవన్ ఇలా చెప్పిన వెంటనే?వైసీపీ నేతలు ఎటాక్ మొదలుపెట్టారు. బీజేపీపై పోరాటం చేయకుండా తమపై పోరాటం చేస్తే ఏం వస్తుందని ప్రశ్నిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో పవన్ ఇన్ని రోజులు గుడ్డి గుర్రం పళ్ళు తోమారా? అంటూ మంత్రి అప్పలరాజు ఫైర్ అయ్యారు. పవన్?చంద్రబాబు స్క్రిప్ట్ చదువుతున్నారని విమర్శిస్తున్నారు. వైసీపీ నేతల ఎటాక్ వెంటనే?టీడీపీ నేతలు పవన్‌కు సపోర్ట్ ఇవ్వడం మొదలుపెట్టారు. చంద్రబాబుతో సహ టీడీపీ నేతలు? జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అఖిపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. అంటే స్టీల్ ప్లాంట్‌పై రాజకీయం చేస్తూ జగన్‌ని టార్గెట్ చేసి బాబు-పవన్‌లు గేమ్ స్టార్ట్ చేశారని అర్థమవుతుంది.

# మౌనమే నీ భాషనా....కరణం బలరాం



ఒంగోలు, నవంబర్ 3, (న్యూస్ పల్స్) తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కంఫర్ట్ గా ఉన్న నేతలు వైసీపీలో చేరిన తర్వాత ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు వారిని పునరాలోచనలో పడేలా చేస్తున్నాయి. 2019 లో తెలుగుదేశం పార్టీ ఘోర ఓటమి చవి చూసిన తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. అధికారికంగా వీడకపోయినా వైసీపీ మద్దతు దారులగా నిలిచారు. వీరిలో ముగ్గురికి తిరిగి టీడీపీలోకి వచ్చే అవకాశం లేకున్నా, కరణం బలరాంకు మాత్రం తిరిగి సొంత పార్టీలోకి రావాలన్న ఆలోచనలో ఉన్నారు.కరణం బలరాం సుదీర్ఘకాలం తర్వాత ఎమ్మెల్యే అయ్యారు. ఆయన తన వారసుడు కరణం వెంకటేష్ కోసం పార్టీని వీడాల్సి వచ్చింది. అయితే వైసీపీలో చేరినా ఆయన సంతోషంగా లేరు. దీనికి ప్రధాన కారణం ఆమంచి కృష్ణమోహన్ కు ఆ పార్టీ ప్రాధాన్యత ఇవ్వడమే. అందుకే కరణం బలరాం సైలెంట్ గా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగానే అనధికారికంగా చెలామణి అవుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ మీద ఎటువంటి విమర్శలు చేయడం లేదు.కరణం బలరాంకు తెలుగుదేశం పార్టీలో విశేష ప్రాధాన్యత ఉంది. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చి చంద్రబాబు గౌరవించారు. తర్వాత అద్దంకి ఇవ్వకుండా చీరాల నియోజకవర్గానికి కరణం బలరాంను షిఫ్ట్ చేశారు. అక్కడ గెలిచిన కరణం తర్వాత వైసీపీకి మద్దతిచ్చారు. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలసి పోటీ చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. చీరాల నియోజకవర్గం సామాజికవర్గాలను పరిగణనలోకి తీసుకుంటే టీడీపీలోకి వెళ్లడమే మంచిదనుకుంటున్నారు.చీరాలలో ఆమంచి కృష్ణమోహన్ ఇప్పటికీ బలమైన నేత. వచ్చే ఎన్నికలలో చీరాల నియోజకవర్గం టిక్కెట్ తనకు వైసీపీ ఇస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. తన కుమారుడికి అద్దంకి టిక్కెట్ ఇచ్చే అవకాశాలయితే ఉన్నాయి. అయితే మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా తనకు టీడీపీయే సేఫ్ ప్లేస్ అని కరణం బలరాం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన, టీడీపీ కాంబినేషన్ చీరాలలో వర్క్ అవుట్ అవుతుందని ఆయన నమ్ముతున్నారు. అందుకే ఆయన సైలెంట్ గా ఉన్నారని చెబుతున్నారు. ఏ క్షణంలోనైనా కరణం జెండా పీకే అవకాశాలు కన్పిస్తున్నాయి

# విశాఖలో దీపావళి పండగ శోభ

విశాఖపట్నంనవంబర్ 3, (న్యూస్ పల్స్)విశాఖలో దీపావళి పండగ శోభ కనిపిస్తోంది. టపాసులు, ప్రమిదలు, స్వీట్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. గత రెండేళ్లుగా అంతంతమాత్రంగానే పండగ నిర్వహిం చుకోగా... ఈసారి ఘనంగా జరుపుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. రేపే పండగ ఉండటంతో కొనుగోలు మరింత పెరిగే అవకాశముంది. స్టీల్ సిటీకి దీపావళి శోభ సంతరించుకుంది. దీపావళి అంటే.. పటాకుల మోత మోగించాల్సిందే. దీపావళి అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది కాకరపూల వెలుగులు, టపాసుల ధాం..ధాం శబ్దాలు. చిన్నాపెద్దా తేడా లేకుండా టపాసులను కాలుస్తుంటారు.దీపావళి సందర్భంగా మార్కెట్‌లోకి రకరకాల పటాకులు అందుబాటులోకి వచ్చాయి. కాకరవత్తులు, చిచ్చుబుడ్లు, భూచక్రాలు, పెన్సిల్స్, తాళ్లు, థౌజండ్ వాలా, రాకెట్లు, లక్ష్మీ బాంబులు, సుతీల్, పిట్ట బాంబులు, తోక పటాసులు, వెన్నముద్దలు, పాము బిళ్లలు, అగ్గిపెట్టెలు, రంగరంగుల క్రాకర్స్‌ను మార్కెట్‌లో అందుబాటులో ఉన్నా యి.విశాఖ ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో ఏర్పాటైన విక్రయాల్లో ఈ సారి గ్రీన్ క్రాకర్స్ విక్రయాలు జోరుగా సాగుతు న్నాయి.వీటిపై అవగాహన రావడం, కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో విక్రయాలు గతం కంటే మెరుగ్గా జరుగుతున్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు.

# వాలంటీర్లే ముద్దు... కార్యకర్తలు వద్దు

శ్రీకాకుళం, నవంబర్ 3, (న్యూస్ పల్స్) వైసీపీకి టీడీపీకి అసలు పడదు, ఉప్పు నిప్పులా వారు ఉంటారు. ఏపీ రాజకీయం ఇంతలా భీకర పోరుగా మారడానికి ఈ వైషమ్యాలే కారణం. అయితే ఇది పై స్థాయిలోనే ఉంది. క్షేత్ర స్థాయిలో మాత్రం ఇపుడిపుడే సీన్ మారుతోంది. అధికారంలోకి రాకముంది టీడీపీ తమ్ముళ్ళు అంటే మండిపడే వైసీపీ క్యాడర్ ఇపుడు సయోధ్యను కోరుకుంటున్నారుట. దీనికంతటికీ కారణం నిండా అసంతృప్తి వారిలో ఉండడమే. పదేళ్ళ తరువాత కష్టపడి అధికారంలోకి వచ్చినా తగిన గౌరవ మర్యాదలు దక్కడంలేదన్నదే వారి ఆవేదనట. అదే సమయంలో వాలంటీర్ల వ్యవస్థ పైన ఏకంగా వైసీపీ నేతలు, క్యాడరే తీవ్ర వ్యతిరేకతతో ఉండడం విశేషం.వాలంటీర్ల వ్యవస్థను జగన్ తీసుకువచ్చిన తరువాత వైసీపీ కార్యకర్తలను జనాలు అసలు పట్టించుకోవడంలేదు. వారు నేరుగా సచివాలయానికి వెళ్ళి తమ పని చేసుకుని వస్తున్నారు. అర్హత ఉంటే చాలు రేషన్ కార్డు, ఇంటి స్థలం, ఇతర సంక్షేమ పథకాలు అన్నీ ఇచ్చేయమని జగన్ పెద్ద ఆర్డర్ వేశారు. దాంతో వాలంటీర్లు కూడా కేవలం అర్హతలు చూస్తున్నారు. వాటితో ఎవరు వచ్చినా ఎటువంటి అభ్యంతరం లేకుండా వారికి రావాల్సినవి ఇచ్చేస్తున్నారు. మరి మధ్యలో వైసీపీ క్యాడర్ కి ఇక్కడ విలువ ఏముంది. తాము చెప్పి చేయించామని బిల్డప్ ఇవ్వడానికి కూడా వీలు లేకుండా ఉంది.ఇక గ్రామాల్లోనే అసలైన రాజకీయం ఇపుడు సాగుతోంది. అక్కడ టీడీపీ ఒకనాడు జన్మభూమి కమిటీల పేరిట కథ నడిపింది. నాడు వైసీపీ కార్యకర్తలు అంటే చాలు పక్కన పెట్టేసేవారు. అలాగే వైసీపీ అభిమానులు అని కూడా వివక్ష చూపించేవారు. దీంతో తమ్ముళ్ళ అధికార దర్పం నాడు సర్పంచుల కంటే కూడా ఎక్కువగా వెలిగిపోయేది. ఈ పరిణామాలను చూసిన వైసీపీ క్యాడర్ తాము అధికారంలోకి వస్తే ఇంతకు ఇంత ప్రతీకారం తీర్చుకోవాలని కలలు కన్నారు. తాము పవర్ లోకి వస్తే టీడీపీ తమ్ముళ్ళకు చుక్కలు చూపించాలని కూడా భావించారు. కానీ ఇపుడు ఏమీ చేయలేక చేతులు ముడుచుకుంటున్నారుట.వాలంటీర్ల వ్యవస్థ మీద ఇపుడు టీడీపీ నేతలు ఫైర్ అవుతున్నారు. అక్కడ సరిగ్గా పనులు కావడంలేదని ఆరోపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. నిజానికి టీడీపీది ఇదే బాధ. తమ వారి కోసం పనులు చేయించుకోవాలని చూస్తే అనర్హత పేరిట పక్కన పెడుతున్నారన్నది వారి బాధ. అయితే నిబంధలన ప్రకారమే వాలంటీర్లు తమ పని తాము చేస్తున్నా గ్రామంలో పెత్తనం చేయాలనుకునే చోటా మోటా నాయకులకు మాత్రం ఇది భరించరానిదవుతోంది. దాంతో వారు ఫిర్యాదులు చేస్తున్నారు. ఉత్తరాంధ్రాలోని అత్యంత వెనకబడిన శ్రీకాకుళం జిల్లాలో ఈ రకమైన ఫిర్యాదులు టీడీపీ చేస్తూంటే వైసీపీ నుంచి కూడా మద్దతు లభిస్తోందిట. తాము అనుకున్న పనిని ప్రత్యర్థి పార్టీ చేస్తోందని సంబరపడుతోందిట. ఏది ఏమైనా వాలంటీర్ల వ్యవస్థ అంటే జగన్ మానస పుత్రిక. అది వైసీపీ నేతలకే నచ్చకపోవడం విడ్డూరమే. కానీ జగన్ మాత్రం ఫీడ్ బ్యాక్ ని వారి నుంచే నేరుగా తీసుకుంటూండడం కొసమెరుపు.

# పోలీసులపై తిరగబడ్డ రైతులు

విజయనగరం నవంబర్ 3, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్ సీ ఎస్ చక్కెర కర్మాగారం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు పై రైతులు రాళ్లు, కర్రలతో దాడి చేసిన ఘటన ఇది.

బకాయిలు చెల్లించాలంటూ రైతు సంఘాలతో కర్మాగారం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. రైతు బకాయిలు చెల్లించకుండా గానుగ వేస్తే సహించేది లేదని వారన్నారు. కర్మాగారం భూములు అమ్మినప్పటికీ బకాయిలు చెల్లించాలంటూ రైతు సంఘాల ఆరోపణ. విజయనగరం టు రాయగడ జాతీయ రహదారిపై రైతులు భైఠాయించారు. దాంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పోలీసులు రైతులను అరెస్ట్ చేసారు. రైతులు పోలీసులు పై తిరగబడ్డారు. రైతులు ఎదురు దాడితో పోలీసులు పరుగులు తీసారు.

# టపాకాయల దుకాణాల స్థల అవరణని పరిశీలించిన తహాశీల్దార్

ఎమ్మిగనూరు పట్టణంలో వైడబ్ల్యుసి గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాల స్థల ఆవరణాన్ని ఉదయం మండల తహాశీల్దార్ బి.జయన్న,అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ బాబు పరిశీలించారు.నవంబర్4వతేదీనజరిగేదీపావళి పండుగ సందర్భంగా టపాకాయల క్రయ విక్రయాలు జరిపే దుకాణాల యాజమాన్యం వారు ప్రతి దుకాణం వారు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. రామయ్య,ట్రాఫిక్ ఎస్ఐ. అబ్దుల్ జహీర్ ,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నది లో నీళ్ళోచ్చాయ్

శ్రీకాళహస్తి తిరుపతి, చంద్రగిరి పరిసర ప్రాంతాల్లో మూడు రోజులు గా కురుస్తున్న వర్షాల కు స్వర్ణముఖి నది ప్రవాహం పేరిగింది.ఇప్పటి వరకు మురుగు నీటి తో కళా వీహీనూ గా ఉన్న నది పరిసరాలు కోత్త గా వచ్చిన వర్షపు నీటి తో కళకళ లా డుతుంది.సుమారు పది నేలల తరువాత నది లో కోత్త గా వచ్చిన ప్రవాహాన్ని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు



# అర్హత గలిగిన ఎస్జీటీలకు పదోన్నతులలో అవకాశం కల్పించాలి

నెల్లూరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 2009 జనవరి 23న జియో నెంబర్ 11, 12 పేరుతో ఉపాధ్యాయులందరికి సమన్యాయం కల్పించే సర్వీసు రూల్స్ జీఓలు ఇచ్చారని పేర్కొన్నారు. పై రెండు జీవోల ప్రకారం ఎస్ ఏ-లాంగ్వేజస్ నియామకాలకు, పదోన్నతులకు డిగ్రీ అర్హతతో పాటు పీజీకి కూడా అర్హత ఉందన్నారు. తెలుగు బోధించాలనే ఆసక్తి ఉన్న ఎస్జీటీలు సదరు జీవోలను చూసి ఎమ్ ఏ- తెలుగు కోర్సు చేశారని తెలిపారు. 2014 వరకు తెలుగు పండితులతో పాటు ఎమ్ ఏ తెలుగు అర్హత గలిగిన ఎస్జీటీలకు పదోన్నతులు ఇచ్చారని తెలియజేశారు. 2015 లో ఎస్ ఏ-లాంగ్వేజస్ నియామకాలకు, పదోన్నతులకు పిజికి అర్హత లేదని ఏకవాక్య జీఓ 16ను 2015 ఫిబ్రవరి 7న ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పీజీ అర్హతతో నియామకం పొందిన పండిట్లు, ఎస్జీటీల పదోన్నతి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వెంటనే పీజీ అర్హతతో నియామకం పొందిన పండిట్ల పదోన్నతికి మాత్రమే పీజీకి అర్హత అంటూ ఉత్తర్వులిచ్చారని పేర్కొన్నారు .ఎస్ ఏ-లాంగ్వేజస్ ప్రమోషన్ కు ఎస్జీటీలు అనర్హులంటూ 14,15 తేది 2017 ఫిబ్రవరి 5 న 14,15 జీవోలిచ్చార అని తెలిపారు. ఫీడర్ కేడర్ లో ఒకే కేటగిరీకి చెందిన వారిలో ఒకరికి అర్హత లేకుండా చేయడంవలన, ఎంతో మంది సీనియర్ ఎస్జీటిలు నష్ట పోయారని తెలియజేశారు.ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే , ఒక డిగ్రీ సర్టిఫికెట్ కు అర్హత లేకుండా చేశార అని ఆవేదన వ్యక్తపరిచారు.

ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి ఏపీ పి టి ఎ వినతి

అర్హత గలిగిన పండితులు మాత్రం క్రాస్ ప్రమోషన్ విధానంలో ఇప్పటికీ గణితం, ఫిజిక్స్, బయాలజి, సోషల్ సబ్జెక్టులలో పదోన్నతి పొందుతూనే ఉన్నారని ఆవేదన చెందారు. 14,15 జీవోలు రద్దు చేయకుండానే ,డిగ్రీ తెలుగు అర్హత గలిగిన ఎస్జీటీలకు జీ ఓ 77 ప్రకారం 2019 అక్టోబర్ 30న అప్ గ్రేడ్ పోస్టులలో పదోన్నతులివ్వడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. జీఓ.16 రద్దు చేయకుండా 2018 డియస్సీ లో జీఓ నం.70 ప్రకారం 2018 నవంబర్ 5 ఎస్ ఏ-లాంగ్వేజస్ నియామకాలకు డిగ్రీ తో పాటు పీజీ కి కూడా అర్హత కల్పించడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. అయినా ఎంపిక పరీక్షకు అవకాశం కల్పించడం ఏంటని ప్రశ్నించారు. కానీ పీజీ అర్హతతో ఎస్ ఏ-తెలుగు పోస్టుకు ఎంపికైన అభ్యర్థులకు పీజీ- తెలుగుకు అర్హత లేదంటూ ఉద్యోగాలు నిలుపుదల చేశారని పేర్కొన్నారు. ఒక్క తెలుగుకు మాత్రమే ఈ నిబంధన అంటూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఇంగ్లీషు,హిందీ,ఉర్దూ మరియు ఇతర లాంగ్వేజీలలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేశార ఆవేదన వ్యక్తపరిచారు. ఇది ఉద్యేశపూరితప్రక్రియగా స్పష్టమవుతున్నదన్నారు. జీఓ 45 ప్రకారం 2011 జూన్ 28న ట్రైబల్ వెల్ఫేర్, జీఓ 322 తేది ప్రకారం 2016 డిసెంబర్ 7 న నగర కార్పొరేషన్,జీఓ 323 తేది 07/12/2016 మునిసిపల్ మరియుజీఓ 68 తేది ప్రకారం 2018 అక్టోబర్ 26న గురుకుల పాఠశాలల్లోని ఎస్ ఏ-తెలుగు నియామకానికి, పదోన్నతికి పీజీకి అర్హత ఉండగా. జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని ఎస్ ఏ-తెలుగు నియామకానికి, పదోన్నతికి పీజీ- తెలుగు అర్హత ఎందుకు లేదని ప్రశ్నించారు.పీజీ తెలుగుకు మాత్రమే ఎందుకు అర్హత లేదో శాస్త్రీయమైన కారణాన్ని అధికారులు ఇవ్వడం లేదన్నారు.ఎన్ సి టి ఈ 2014 నిబంధనలు ప్రకారం ఉన్నత విద్యకే అవకాశం ఇవ్వాల్సి ఉందన్నారు.అప్ గ్రేడ్ పోస్టుల పదోన్నతి జీఓ 144 తేది 02/08/2016 మరియు జీఓ 73 తేది 08/11/2018 ప్రకారం 1500 ల పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పండిట్లు, సోషల్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేసినప్పుడు ఎస్జీటీలతో పాటు అర్హత గలిగిన పండిట్లతో కూడా భర్తీ చేశారన్నారు.జీఓ 91 తేది 17/12/2018 ప్రకారం 12827 పండిట్,పిఇటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతి విధానంలో భర్తీ చేయాలని కోరారు. ఇందులో 10224 పండిట్ పోస్టులు అప్ గ్రేడ్ పోస్టులు. ఎమ్ ఎల్ సీ ఓట్ల కోసం కక్కుర్తిపడి ఎమ్ ఎల్ సీ లు, సాధారణంగా సంఘాల నాయకులు ఇవి పండితులవి, వారికే ఇవ్వాలని ప్రచారం చేశారని తెలిపారు. అధికారుల మీద వత్తిడి తీసుకు వచ్చి వారికే ఇవ్వాలని పట్టుబట్టారన్నారు. ఎస్జీటీలలో వ్యతిరేకత రావడంతో 14,15 జీవోలను రద్దు చేయకుండానే ,పండిత సంఘ నాయకులతో ఒక చీకటి ఒప్పందం కుదుర్చుకుని ,పండిట్లతో పాటు డిగ్రీ తెలుగు అర్హత గలిగిన ఎస్జీటీలు మాత్రమే అర్హులంటూ, ఒక అసంబద్ధ మైన జీఓ 77 తేది 30/10/2019 యిచ్చి, రెండు రోజుల్లో పదోన్నతులు ఇచ్చేశారని ఆవేదన వ్యక్తపరిచారు.

# అతిరథమహారధుల నడుమ బుచ్చి కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం

నెల్లూరు నవంబర్ 3( విభారె) నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గం, స్థానిక శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వం వహిస్తున్న వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోందన్నారు. ఇందుకు నిదర్శనం బద్వేలు ఉప ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ దాసరి సుధా గారు 90 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడమేనన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ మరింత బలపడుతుందన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పంచాయతీ స్థాయిని పెంచి, నగర పంచాయతీగా రూపాంతరం చెందడానికి కారకులు స్థానిక శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అని ఆయన సేవలు గురించి కొనియాడారు. వై.యస్.ఆర్.

### చైర్ పర్సన్ అభ్యర్థిని మోర్ల సుప్రజ గెలుపుకు కృషి ప్రసన్న ,కాకాని ఆధ్వర్యంలో వైకాపాలో చేరిన టిడిపి నాయకులు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలో ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఎన్నికల్లో ప్రసన్నకుమార్ రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతం కౌన్సిలర్లు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ సాధించాలని ఆకాంక్షించారు. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు కౌన్సిలర్లను గెలిపించుకునేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. పిచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ స్థానిక 4వ వార్డు నుండి ఘనవిజయం సాధించాలని , ఆ దిశగా నాయకులు పావులు కదపాలని కోరారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో ఘన విజయం సాధించడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరింత గౌరవాన్ని పెంచి, ప్రసన్నన్న ప్రతిష్టను ఇనుమడింపచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ అభ్యర్థి భర్త మరియు పార్టీ నాయకులు మోర్ల మురళిలతో పాటు స్థానిక నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా పడి మున్సిపల్ డీఈ కి గాయాలు..

నందికొట్కూరు. నవంబర్ 03( విభారె) ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి ఆత్మకూరు మున్సిపల్ డీఈ నరేష్ కు గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన తెలుసుకున్న నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ ఎస్ఐ ఎన్ వి రమణ తన సిబ్బంది తో కలిసి ప్రమాద స్థలానికి చేరుకున్నారు. బాధితులను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. నందికొట్కూరు పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ సంఘటన వివరాలు స్థానికులు పోలీసుల కథనం మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీలో డీఈ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ పనులు పూర్తి చేసుకుని మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఇటికా

### చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలింపు

కారులో ఆత్మకూరు నుంచి కర్నూలు కు బయలుదేరారు. నందికొట్కూరు కోర్టు సమీపంలో కారు అదుపుతప్పి బోల్తాపడింది. డివైడర్ను బలంగా ఢీకొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. డీఈ కి గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, పట్టణ ఎస్ఐ రమణ సకాలంలో స్పందించారు. క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసి 108 కి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న డీఈ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సకాలంలో స్పందించిన వైస్ చైర్మన్, పట్టణ ఎస్ఐ లకు స్థానికులు అభినందించారు.

# బద్వేలు విజయం చరిత్రాత్మకం

కడప నవంబర్ 03( విభారె)బద్వేలు ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి సుధ గెలుపు పై డిప్యూటీ సీఎం అంజాద్ బాష స్పందించారు. అంజాద్ బాషా మాట్లాడుతూ బద్వేలు విజయం చరిత్రాత్మకం వైఎస్సార్ కాంగ్రెస్ కు అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి ని ఆశీర్వదించిన బద్వేలు ప్రజలకు ధన్యవాదాలు. సంక్షేమం, అభివృద్ధి కి ప్రజలు పట్టం కట్టారు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి కి ఓట్లు వేశారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు, బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విజయం ప్రతిపక్ష పార్టీల చెంప చెళ్ళు మనేలా తీర్పు. బీజేపీ కి వచ్చిన ఓట్లు నేరుగా వచ్చినవి కాదు. బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పార్టీలు కలిసి వచ్చిన ఓట్లని అన్నారు. టీడీపీ అభ్యర్థి ని ప్రకటించినా తిరుపతి ఎన్నికల్లో పునరావృతం అవుతుందని ఆఖరి నిమిషం లో పోటీ నుండి తప్పుకున్నారు. జనసేన పోటీ చేయమని అంటూనే బీజేపీ కి మద్దతు ఇచ్చారు. మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి , రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఇద్దరు చంద్రబాబు మనుషులు కారా...? వీరు బీజేపీ లోకి ఎందుకు వెళ్లారో తెలియదా. బీజేపీ తరపున టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు ఏజెంట్ లుగా కూర్చున్న పరిస్థితి. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు పట్టం కట్టారు. 90 వేల పై చిలుకు భారీ మెజారిటీతో గెలుపొందడం హర్షణీయం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అనవసర ఆరోపణలు మానేసి ప్రజా సమస్యల పై పోరాటం చేయాలి. ఉప ఎన్నిక తీర్పు ప్రతిపక్ష పార్టీలలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా. ఎన్నికలో వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని అయన అన్నారు.

# అహోయి అష్టమి, కార్వాచౌత్ కు ఉన్న వ్యత్యాసమేంటో తెలుసా...



కార్తీక మాసంలో క్రిష్ణ పక్షం యొక్క అష్టమి రోజున అహోయి అష్టమిని పండుగల జరుపుకుంటారు. అయితే ఇది మన దక్షిణ భారతదేశంలో కాదు.. ఉత్తర భారతదేశంలో. కార్వాచౌత్ ముగిసిన నాలుగు రోజుల తర్వాత అహోయి అష్టమిని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ పండుగ నవంబర్ 8వ తేదీన ఆదివారం నాడు వచ్చింది. ఈ పవిత్రమైన రోజున చాలా మంది హిందువులు పార్వతీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సందర్భంగా చాలా మంది ఉపవాసం ఉంటారు. ఈ పర్వదినాన చీకటి పడిన సమయంలో నక్షత్రాలను చూసిన తర్వాతే ఉపవాసాన్ని విడిచిపెడతారు. అంతవరకూ ఉపవాసం అలాగే కొనసాగిస్తారు. ఈ ఉపవాసం ఉత్తర భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. ఈ సందర్భంగా అహోయి అష్టమి రోజు ఉపవాసం ఎందుకు ఉండాలి.. ఏ శుభ సమయంలో ఇది పాటించాలి.. అమ్మవారి ఆరాధాన ఎలా చేయాలి.. ఈ పండుగ యొక్క ప్రాముఖ్యత ఏంటనే విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం. దీపావళికి ముందే మీ ఇంట్లో నుండి ఈ వస్తువులను పడేయండి... దీపావళికి ముందు.. దీపావళికి ముందు.. ఈ అహోయి అష్టమి పండుగను తమ పిల్లల శ్రేయస్సు కోరుతూ తల్లులంతా ఉపవాసం ఉంటారు. దీపాల పండుగ అయిన దీపావళి ప్రారంభానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. రోజంతా ఉపవాసం.. రోజంతా ఉపవాసం.. ఈ అహోయి అష్టమి రోజున కార్వాచౌత్ వేళ ఎలా అయితే ఉదయాన్నే లేచి మట్టి కుండలో నీళ్లు పెట్టి అహోయి దేవతను ఆరాధిస్తారో.. ఈ సమయంలో కూడా అలానే అమ్మవారిని ఆరాధిస్తారు. అదే సమయంలో ఈరోజంతా ఏమి తినకుండా ఉపవాసం ఉంటారు. ఈ పూజ సమయంలో (పూరి, హల్వా, చనా మొదలైనవి) నైవేద్యంగా సమర్పిస్తారు. చీకటి పడిన తర్వాత నక్షత్రాలను చూసిన తర్వాతే ఉపవాసాన్ని విచ్ఛిన్నం చేస్తారు. తేడా ఏంటంటే.. తేడా ఏంటంటే.. అహోయి అష్టమి మరియు కార్వాచౌత్ యొక్క ఉపవాసం మధ్య వ్యత్యాసం ఏంటంటే.. కార్వాచౌత్ రోజున చంద్రుడిని చూసిన అనంతరం ఉపవాసాన్ని ముగిస్తారు. అదే అహోయి అష్టమి రోజున మాత్రం నక్షత్రాలను చూసిన తర్వాతే ఉపవాసం ముగుస్తుంది. అహోయి అష్టమి వ్రత కథ.. అహోయి అష్టమి వ్రత కథ.. పూర్వం ఏడుగురు కుమారులున్న సంపన్న దంపతులు ఉన్నారు. ఒకరోజు వీరు ఇంటి పని నిమిత్తం మట్టి తీసుకురావడానికి బయటకు వెళ్లారు. అక్కడ మట్టిని తవ్వుతున్నప్పుడు వారి గొడ్డలి పొరపాటున సింహం పిల్లపై పడి అది చనిపోయింది. అప్పుడు సింహ రాశి వారిని శపించింది. ఫలితంగా ఏడుగురు కుమారులు ఒక్క ఏడాదిలోనే చనిపోయారు. దీంతో దుఃఖం, నిరాశ ఆ ఇంటిని చుట్టుముట్టాయి. అప్పుడు ఆ దంపతుల బాధను చూసిన ఓ రుషి వారికి పశ్చాత్తాప చర్యలు ప్రారంభించాలని సూచించాడు. అప్పుడు వారు తమ ఇంటిని విడిచిపెట్టి అడవిలో నడుస్తూనే ఉన్నారు. అయితే వారెంత నడిచినప్పటికీ ఫలితం రాలేదు. దీంతో వారు నిరాశ మరియు అలసటతో వారు ఏమీ తినకుండా ప్రాణాలను త్యాగం చేయాలని నిర్ణయించుకున్నారు. 6 రోజుల ఉపవాసం తర్వాత వారు ఒక దైవిక గొంతు విన్నారు. అప్పుడు అష్టమి రోజున అహోయి దేవతను ఆరాధించమని వినబడటంతో వారు కొంత ఓదార్పు చెందారు. అప్పుడు వారు ఇంటికి తిరిగొచ్చి ఉపవాసం ప్రారంభించారు. అప్పుడు వారి కుమారులు మళ్లీ తిరిగొచ్చారు. అప్పటి నుండి ఉత్తర భారతంలో తమ పిల్లల శ్రేయస్సు కోసం ఈ వ్రతం చేస్తారు. శుభ ముహూర్తం.. శుభ ముహూర్తం.. అహోయి అష్టమి వ్రత తేదీ : నవంబర్ 8, 2020(ఆదివారం) అహోయి అష్టమి పూజా ముహూర్తం : సాయంత్రం 5:31 నుండి సాయంత్రం 6:50 గంటల వరకు అహోయి అష్టమి తేదీ ప్రారంభం : నవంబర్ 8, 2020 రోజున ఉదయం 7:29 గంటలకు అష్టమి ముగింపు : నవంబర్ 9, 2020 సాయంత్రం 6:50 గంటలకు పూజా విధానం.. పూజా విధానం.. అహోయి అష్టమి రోజున ఉపవాసం పాటించే వారు ముందుగా ఉదయాన్నే స్నానం చేయాలి. తర్వాత శుభ్రమైన బట్టలు వేసుకుని, ఆలయ గోడపై బియ్యం సహాయంతో అహోయ్ మాతా మరియు ఆమె ఏడుగురు కుమారుల చిత్రాలు గీయాలి.

# బద్వేలు లో దొంగ ఓట్లు వేసారు

విశాఖపట్నం నవంబర్ 03( విభారె) విశాఖ స్టీల్ ప్లాంట్పై పవన్, ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ను తాము స్వాగతిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని పిలుస్తే తాము కూడా వస్తామని... పెట్టుబడుల ఉపసంహరణ అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాంతవాసులుగా స్టీల్ ప్లాంట్ ప్రయోజనాల కోసం తాము కూడా పోరాడుతామని స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కూడా కేంద్రానికి సూచించామన్నారు. హుజురాబాద్లో, బీజేపీ విజయం సాధించిన ఈటల రాజేందర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. బద్వేలులో గౌరవ ప్రదమైన స్థానం బిజేపీ సంపాదించుకుందని.. బద్వేల్లో దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. రాబోయే కాలంలో ఎన్నికలు భయానక వాతావరణంలో జరగాలనేది వైసీపీ వ్యూహాత్మక ఎత్తుగడ అని వ్యాఖ్యానించారు. వైసీపీపై ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. సంక్షేమమే కాదు అభివృద్ధి కావాలని కూడా ప్రజలు కోరుతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేయొద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు. కేసీఆర్తో పాటుగా వైసీపీ కూడా హుజురాబాద్ ఎన్నిక ఒక హెచ్చరికన్నారు. విశాఖలో ప్రభుత్వ ఆస్తులని ఎలా పెడతారని ప్రశ్నించారు. గవర్నర్కు తెలియకుండా గవర్నర్ పేరునా ఆస్తులను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రుషికొండ హరిత రిసార్ట్ కూల్చివేసి... ఏం నిర్మించాలనుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులు వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. జగన్మోహన్ రెడ్డి విడిది కోసం దీనిని నిర్మిస్తున్నారని అన్నారు. డబ్బు దుర్వినియోగం చేసి నిర్మాణం చేయడం ఎంత వరకు సమంజసమని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించారు.

# 'అఖండ అన్ స్టాపబుల్'.. బాలయ్య నుంచి రెండు దీపావళి కానుకలు.

టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోల్లో ఒకరైన నటసింహం నందమూరి బాలకృష్ణ.. కుర్ర హీరోలతో పోటీగా సినిమాలు చేస్తున్నారు. ఒక సినిమా సెట్స్ మీద ఉండగానే మరొక చిత్రాన్ని లైన్ లో పెడుతూ దూకుడు చూపిస్తున్నారు. అయితే ఇన్నాళ్లూ బిగ్ స్క్రీన్ మీద అలరించిన బాలయ్య.. ఇప్పుడు స్మాల్ స్క్రీన్ పై




తనదైన శైలిలో సందడి చేయడానికి రెడీ అయ్యారు. తెలుగు ఓటీటీ 'ఆహా' కోసం బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' అనే టాక్ షో హోస్ట్ చేయనున్న సంగతి తెలిసిందే. ఇది నటసింహానికి డిజిటల్ డెబ్యూ. ఇందులో భాగంగా పలువురు సినీ ప్రముఖులను బాలయ్య ఇంటర్వ్యూ చేయనున్నారు. ఫస్ట్ ఎపిసోడ్ కు మంచు ఫ్యామిలీకి చెందిన మోహన్ బాబు – విష్ణు – లక్ష్మీ హాజరు కానున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేయగా.. అనూహ్య స్పందన తెచ్చుకుని యూట్యూబ్ లో ట్రెండింగ్ లో కొనసాగుతోంది. దీపావళి సందర్భంగా నవంబర్ 4న తొలి ఎపిసోడ్ ప్రీమియర్ ప్రసారం కానుంది. ఇదిలా ఉండగా బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న 'అఖండ' సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్ కూడా రెడీ అయింది. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ స్వరపరిచిన టైటిల్ సాంగ్ ప్రోమోను ఈ నెల 4వ తేదీన ఉదయం 11.43 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పూర్తి పాట లిరికల్ వీడియో నవంబర్ 8న వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇలా దీపావళి సందర్భంగా బాలయ్య ఫస్ట్ టైం హోస్ట్ చేస్తున్న 'అన్ స్టాపబుల్' షో ఫస్ట్ ఎపిసోడ్ మరియు 'అఖండ' టైటిల్ సాంగ్ వస్తుండటంతో నందమూరి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ రెండు కానుకల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.'అఖండ' సినిమా విషయానికొస్తే.. ఇది 'సింహా' లెజెండ్' తర్వాత బాలయ్య – బోయపాటి కాంబినేషన్ లో వస్తున్న హ్యాట్రిక్ సినిమా. ఇందులో బాలకృష్ణ రెండు విభిన్నమైన పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు గెటప్స్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమాలో హీరోయిన్ గా కనువిందు చేస్తుండగా.. జగపతిబాబు – శ్రీకాంత్ – పూర్ణ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ద్వారాక క్రియేషన్స్ బ్యానర్ పై మిరియాల రవీందర్ రెడ్డి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.

# భీమ్లా నాయక్' ఇంట్రెస్టింగ్ అప్డేట్

పవన్ కళ్యాణ్ హీరోగా రానా కీలక పాత్రలో నటిస్తున్న భీమ్లా నాయక్ సినిమా సంక్రాంతికి విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. భారీ ఎత్తున విడుదల అవ్వబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ను రేపు ఉదయం 11 గంటలకు ఇవ్వబోతున్నారు. బ్లాస్టింగ్ అప్ డేట్ ఇవ్వబోతున్నట్లుగా




చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన పాటలు.. గ్లిమ్స్.. పోస్టర్ లు వచ్చాయి. మరి రేపు రాబోతున్న అప్ డేట్ ఏమై ఉంటుందా అంటూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఈ సినిమా లో పోలీస్ గా కనిపించబోతున్న విషయం తెల్సిందే. కాని లుంగీ కట్టులో ఆయన బాడీ లాంగ్వేజ్ కు అభిమానులు ఫిదా అవుతున్నారు. మలయాళం సూపర్ హిట్ మూవీ అయ్యప్పనుమ్ కోషియుమ్ కు ఇది రీమేక్ అనే విషయం తెల్సిందే. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమా లో రానా కీలక పాత్రలో నటించడంతో పాటు పవన్ కు జోడీగా నిత్యా మీనన్ నటించడం వల్ల అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ను ముగింపు దశకు తీసుకు వచ్చారనే వార్తలు వస్తున్నాయి. రేపు షూటింగ్ కు సంబంధించిన అప్ డేట్ ఏమైనా చెప్తారేమో అంటున్నారంటూ వార్తలు వస్తున్నాయి. మరో వైపు సంక్రాంతికి ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో భీమ్లా నాయక్ ను వాయిదా వేస్తారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఆ విషయాన్ని ఖండిస్తూ ఖచ్చితంగా సంక్రాంతికే భీమ్లా నాయక్ రాబోతున్నట్లుగా అధికారికంగా మళ్లీ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ సినిమా టీజర్ కు మరియు ట్రైలర్ కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. దీపావళికి అది ఏమైనా ఇస్తారా అంటే కావచ్చు అనే సమాధానం కూడా వినిపిస్తుంది. మొత్తానికి భీమ్లా నాయక్ రేపు ఉదయం 11 గంటల కు ఏం బాంబు పేల్చబోతున్నాడు.. దీపావళికి పవన్ అభిమానులకు ఇవ్వబోతున్న అప్ డేట్ ఏంటీ అనేది అందరిలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ ఎత్తున అంచనాలున్న భీమ్లా నాయక్ సినిమాకు సాగర్ చంద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. త్రివిక్రమ్ ఈ సినిమా కు రచన సహకారం అందిస్తూ ఉన్న విషయం తెల్సిందే. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# భోళా శంకర్ ప్లానింగ్ ఇదే!

మెగా స్టార్ చిరంజీవి 'భోళా శంకర్' సినిమా కు సంబంధించిన అధికారిక ప్రకటన ఇటీవలే వచ్చిన విషయం తెల్సిందే. భోళా శంకర్ షూటింగ్ ను లాంచనంగా ఈనెల 11 న లాంచంగా ప్రారంభించబోతున్న విషయం తెల్సిందే. అందుకు సంబంధించిన ఏర్పాట్లలో మేకర్స్ నిమగ్నమై ఉన్నారు. అదే సమయంలో రెగ్యులర్ షూటింగ్ ను ఈనెల 15 నుండి మొదలు పెట్టబోతున్నట్లుగా ప్రకటించారు. ఇప్పటికే సినిమా కోసం ఒక భారీ సెట్టింగ్ ను




దర్శకుడు మెహర్ రమేష్ వేయిస్తున్నాడు. ఆ సెట్టింగ్ లో సినిమా ను మొదలు పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. చిరంజీవి మరియు కీర్తి సురేష్ ఇంకా ఇతర నటీ నటులపై మొదటి షెడ్యూల్ ఉంటుందని సమాచారం అందుతోంది. హీరోయిన్ గా తమన్నా నటించబోతున్న విషయం తెల్సిందే. ఆమె షెడ్యూల్ ను జనవరిలో ప్లాన్ చేశారట. సినిమా చిత్రీకరణ కు ఎక్కువ సమయం తీసుకోకుండా మొత్తం 40 నుండి 50 వర్కింగ్ డేస్ లోనే ముగించేలా ప్లాన్ చేయాలని మెహర్ రమేష్ తో మొదటి నుండి చిరంజీవి చెబుతూ ఉన్నాడట. కాస్త అటు ఇటుగా అన్నే రోజుల్లో సినిమాను ముగించేలా ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. పెద్ద ఎత్తున అంచనాలున్న భోళా శంకర్ సినిమా తమిళ సూపర్ హిట్ మూవీ వేదాళంకు రీమేక్ అనే విషయం తెల్సిందే. వేదాళం సినిమాలో అజిత్ హీరోగా నటించాడు. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా వేదాళంను మార్చేసి భోళా శంకర్ సినిమా స్క్రిప్ట్ ను రెడీ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. భోళా శంకర్ సినిమా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైన్ మెంట్ ను అందిస్తుందని.. అలాగే చిరంజీవిని కొత్త గా చూపిస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. చిరంజీవి మరో వైపు ఆచార్య సినిమాను ముగించి విడుదలకు సిద్దంగా ఉన్నాడు. వచ్చే ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఆచార్య తర్వాత గాడ్ ఫాదర్ ను చిరంజీవి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాడు. మలయాళ సూపర్ హిట్ మూవీ అయిన లూసీఫర్ ను గాడ్ ఫాదర్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు చిరంజీవి తీసుకు రాబోతున్నాడు. మోహన్ రాజా దర్శకత్వంలో ఆ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. గాడ్ ఫాదర్ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్ గా ముగించేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమా సగంకు పైగా పూర్తి అయినట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో వైపు భోళా శంకర్ ను పట్టాలెక్కించబోతున్నారు. వచ్చే ఏడాది చిరంజీవి మూడు సినిమా లు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చేయనున్నాయి. ఇక బాబీ దర్శకత్వంలో సినిమాను వచ్చే ఏడాది ఆరంభంలో ప్రారంభించబోతున్నారు. ఆ సినిమా 2023 సంక్రాంతికి విడుదల అయ్యేలా ప్లాన్ చేస్తారట.

# దుమ్ములేపిన బాబర్ ఆజం.. వనిందు హసరంగా తొలిసారిగా

టీ20 ప్రపంచకప్-2021 టోర్నీలో అద్భుత ప్రదర్శనతో జట్టును ముందుకు నడిపిస్తున్న పాకిస్తాన్ కెప్టెన్, ఓపెనర్ బాబర్ ఆజం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్లో దుమ్ములేపాడు. ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్ మలన్ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకున్నాడు. మొత్తంగా 834 పాయింట్లతో నంబర్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక మలన్ రెండో స్థానంలో, ఆస్ట్రేలియా కెప్టెన్ ఆరోన్ ఫించ్ మూడోస్థానంలో ఉండగా... టీమిండియా తరఫున కెప్టెన్ విరాట్ కోహ్లి(714) ఒక్కడే టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. మరోవైపు.. ఓపెనర్ కేఎల్ రాహుల్(678) ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. బౌలింగ్ విభాగంలో శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ 776 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్ తబ్రేజ్ షంసీ(770)ని వెనక్కి నెట్టి తొలిసారిగా కెరీర్లో టాప్ ర్యాంకు సాధించాడు. ఇక ఇంగ్లండ్ ప్లేయర్ ఆదిల్ రషీద్, అఫ్గనిస్తాన్ స్పిన్నర్లు రషీద్ ఖాన్, ముజీబ్ ఉర్ రెహమాన్ టాప్-5లో ఉ



న్నారు. అయితే... వరల్డ్కప్ టోర్నీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న దక్షిణాఫ్రికా పేసర్ అన్రిచ్ నోర్జే ఏకంగా 18 స్థానాలు ఎగబాకి ఏడో స్థానానికి చేరుకున్నాడు. అదే విధంగా ఆల్రౌండర్ల విభాగంలో బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్, అఫ్గన్ కెప్టెన్ మహ్మద్ నబీ 271 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. హసరంగ నాలుగో స్థానంలో ఉన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190